




31న పిఎన్ఎం 12వ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 31వ తేదీన రూరల్ నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య కాలనీలో ప్రజానాట్యమండలి జిల్లా 12వ మహాసభ నిర్వహించనున్నట్లు ప్రజానాట్యమండలి కార్యదర్శి విజయకుమార్ తెలిపారు. శుక్రవారం నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు విలేకర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకుప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటల అనంతరం కళారూపాల ప్రదర్శన, ఆటా పాటా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాటల శ్రీనివాసులు, గండవరపు శేషయ్య, రత్తయ్య, పిట్ల సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

10రోజులు కస్టడీకి కోర్టు అనుమతి..!

- నేడు ఎసిబి అధికారుల ఆధీనంలోకి
- జైల్లో రోజ్‌మాండ్ హైడ్రామా
- పెరాలసిస్, డాక్టర్లు పరిశీలన
- ప్రమాదం ఏమీ లేదని ప్రకటన
- సివిల్ సప్లయ్ కేసులో 9 మందికి బెయిల్

డిఎం సివిల్ సప్లయ్ కార్యాలయంలో జరిగిన అవినీతి కేసులో ఎసిబి అధికారుల విజ్ఞప్తి మేరకు కోర్టు 10 రోజులు రోజ్‌మాండ్‌ను కస్టడీలోకి తీసుకోవడానికి అనుమ తిచ్చింది. శుక్రవారం జిల్లా జైల్లో రోజ్‌మాండ్ హైడ్రామా చేసినట్లు సమాచారం. పెరాలసిస్ వచ్చినట్లు హడావుడి చేయడంతో జైల్ అధికారులు జైలు డాక్టర్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే వచ్చి పరిశీలన చేశారు. ఎలాంటి ప్రమాదమూ లేదని, కేవలం కల్పన మాత్రమేనని ప్రకటించినట్లు తెలిసింది. జైల్లో మహిళా ఖైదీలకు మంచి వసతులున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని జైలు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు 18 మందిని ఎసిబి అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇప్పటి వరకు 9 మందికి బెయిల్ మంజూరు చేసినట్లు తెలిసింది. మిగిలిన వారు బెయిల్‌కు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిణామాలతో ఎసిబి అధికారులు కొంత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సివిల్ సప్లయ్ డిఎం కార్యాలయంలో జరిగిన అవినీతి కేసులో ప్రస్తుతం జైల్లో ఉన్న పూర్వపు సివిల్ సప్లయ్ డిఎం, సూళ్లూరుపేట ఆర్‌డిఒ రోజ్‌మాండ్‌ను ఎసిబి కస్టడీకి ఇవ్వడానికి కోర్టు అనుమతిచ్చింది. 10రోజులు విచారణ చేసుకోడానికి అవకాశం కల్పించారు. నేడు ఎసిబి డిఎస్‌పి మోహన్‌రావు నేతృత్వంలో దర్యాప్తు చేయనున్నారు. శుక్రవారం జిల్లా జైల్లో హైడ్రామా సాగింది. రోజ్‌మాండ్‌కు పెరాలసిస్ వచ్చిందని హడావుడి చేసినట్లు సమాచారం. మూతి వంకర పోయిందని, కాళ్లు చేతులు ఇబ్బందిగా మారాయని చెప్పడంతో జైలు అధికా రులు వెంటనే జైలు డాక్టర్లకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన వచ్చి ఆమెకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిసింది. ఎలాంటి ఇబ్బందీ లేదని, కేవలం మానసికంగా బలహీ నంగా ఉందని చెప్పినట్లు తెలిసింది. రోజ్‌మాండ్ పరిస్థితి బాగుందని ఎలాంటి ఇబ్బంది లేదని జైలు సూపరింటెండెంట్ తెలిపారు. నేడు ఉదయం రోజ్‌మాండ్‌ను ఎసిబి అధికారులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకోనున్నారు. 10 రోజులు విచారణ సాగనుంది. ఈ కేసులో కీలకంగా ఉండి, జైల్లో ఉన్న 9 మందికి బెయిల్ మంజూరుచేసినట్లు తెలిసింది. పూర్వపు డిఎం పద్మ, అసిస్టెంట్ మేనేజర్ జయశంకర్, రాజు, ఇతరు లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కీలకమైన వ్యక్తులుగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ శివకుమార్, స్టేజ్ -2 కాం ట్రాక్టర్ దయాకర్, పవన్, ఇతరులకు బెయిల్ దొరకలేదు. రోజ్ మాండ్‌ను ఎసిబి విచారణ చేస్తే మరిన్నీ విషయాలు బయటకు వచ్చే అవకాశా లున్నాయి. రోజ్‌మాండ్ పాత్రపైనే పెద్ద ఎత్తున చర్చసాగు తోంది. ఇప్పటి వరకు విచారణలో ఎసిబి కొన్ని విషయాలు రాబట్టింది. రోజ్‌మాండ్‌ను కస్టడీతో ఏయే విషయాలు బయటకు వస్తాయో చూడాలి. 2017 నుంచి ఈ కేసులో ఎం దర్ ంో



రోజ్‌మాండ్

అధికారులున్నారు. గతంలో పనిచేసిన ఐఎఎస్ అధికారుల పాత్రపైనా అనుమా నాలున్నట్లు తెలు స్తోంది. రోజ్‌మాండ్ విచారణలో ఎవరి పేరైనా వస్తుందా అని చూస్తు న్నారు. ఈ కేసుకు సంబ ంధించి 2020- 21 ఆర్థిక సంవత్స రంలో రూ. 6,52,41, 821లు, 2021-22 ఆర్థిక సంవత్స రంలో రూ. 15,70, 51,594లు, 2022- 23 ఆర్థిక సం వత్సరం సెప్టెం బర్ వరకు రూ.7, 55,35,389లు అవినీతికి పాల్పడ్డారు మొత్తం రూ.29.78 కోట్లు గా తొలుత గుర్తించి కేసు నమో దు చేశారు. పొదుపు సమ్మె ఖ్య లకు చెల్లిం చాల్సిన రూ.10.41 కోట్లలో రూ.7.60 కోట్లు మాయ మైనట్లు అది . కారులు తేల్చారు. తొలుత రూ.4.50 కోట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లోనూ, మరో మొత్తం మరో బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. జెసి విచారణలో రూ.40 కోట్లు అవినీతి బయటపడింది. ఇందుకు సంబందించి 14 ఖరీదైన కార్లను ఎసిబి స్వాధీనం చేసుకుంది. పొలాలు, భవనాలు, ఇన్సూరెన్స్, నగదు, బంగారం, ఇతర ఆస్తులు సుమారు రూ.22 కోట్ల వరకు రికవరీ చేసినట్లు సమాచారం. ఇందులో శివకుమార్ ఆస్తులు ఎక్కువగా ఉన్నాయి. తన స్నేహితురాలు ఉషకు 2 కేజీల బంగారం కొనుగోలు చేసి ఇచ్చారు. ఇందులో 1.5 కేజీలు ఎసిబి అధికారులు రివకరీ చేశారు. కోవూరులో మూడు విల్లాలు, యల్లా యపాళెంలో పొలాలు, ఇతర ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. రోజ్‌మాండ్ పనిచేసిన సమయంలో జరిగిన అవినీతి గురించి ఏయే విషయాలు బయటకొస్తాయో చూడాలి.

వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రటరీగా ఖాదర్‌బాషా ఎంపిక

ప్రజాశక్తి-పొదలకూరు: జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రెటరీగా పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బాషా ఎంపిక కావడంతో మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ మంత్రి కాకాణి ఆశీస్సులతో తాను జిల్లా వక్ఫ్‌బోర్డ్ జాయింట్ సెక్రెటరీ ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ముస్లిం మైనార్టీ అభివద్ధికి కషి చేస్తామన్నారు. సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. త్వరలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఆయన ఎంపికపై వైసిపి నాయకులు స్నేహితులు, శ్రేయోభిలాషులు, ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-పొదలకూరు: అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని ఎస్‌విబివిఆర్ కళాశాల డైరెక్టర్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సివిఎస్ లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్టు వారు, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ బందం, డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు వైసిపి నాయకులు సోమా భాస్కర్, శివ కు మార్‌లు రక్తదానం చేశారు. ఈ రక్త దాన శిబిరానికి పట్టణంలో విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యు.ఉదయ్ భాస్కర్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.కోటేశ్వరరావు గూడూరు డాక్టర్ టి. సందీప్, శ్రీనివాసులు, సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

ఆర్థిక బకాయిలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్‌టిసి ఉద్యోగులకు ఆర్థిక బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని, సంస్థలో అద్దె బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు చేసి తిప్పాలంటూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం నగరంలోని ఆర్‌టిసి ప్రధాన బస్టాండ్ ఆవరణలో ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపా ధ్యక్షులు వి.కృష్ణారావు, ఎన్.రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఎ.వి.రామయ్య తదితరుల ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం ఆర్ఎం కార్యాలయం ఎదుట సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్‌టిసి సంస్థ ప్రభుత్వంలో విలీనమైన తరువాత కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, 2021 ఏప్రిల్ నుంచి ఉద్యోగులకు రావాల్సిన 4 సంవత్స రాల వేతన ఒప్పందం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అశాస్త్రీయ పద్ధతిలో 11వ రివర్స్ పిఆర్‌సిని ఉద్యోగులపై ప్రయోగించి వేతనాల్లో కోత విధించడం దారుణమన్నారు. పాత పెన్షన్ విధానం అమలు జరుగుతుందన్న ఆశతో ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుకున్న ఆర్‌టిసి కార్మికులకు ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్రమైన నిరాశకు గురిచేసిందన్నారు. సంస్థలో మెరుగైన వైద్య సదుపాయాన్ని ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికులు కోల్పోయారన్నారు. 2017 నుంచి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డిఎ, వేతన బకాయిలు చెల్లింపులు నిలిచిపోయాయన్నారు. మహిళలకు రాత్రి 9 గంటల లోపు డ్యూటీలు ఉండాలన్న నిబంధనలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కేసిందన్నారు. సంస్థలో శాశ్వత పనికి శాశ్వత సిబ్బందిని కాకుండా అవుట్‌సోర్సింగ్ కార్మికులతో పనిచేయించుకోవడం పెరిగిపోయిందన్నారు. సంస్థలో ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ప్రమోషన్ల సాకుతో 2096 మందికి నిలిపివేసిన పిఆర్‌సి ఫిక్సేషన్ తక్షమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమ ంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ జోనల్ కార్యదర్శి ఎస్‌కె ఖాజా వల్లి, జోనల్ సహాయకార్యదర్శి ఎం. నాగేంద్రరావు, జిల్లా కార్యదర్శి ఎ.క్రిష్ణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి టి.దశరధ, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి యు.నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి కె.కె.మూర్తి, ఎస్‌డబ్ల్యూఎఫ్ నెల్లూరు -1 డిపో అధ్యక్షులు యు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. జయరామయ్య, నెల్లూరు -2 డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె ఖయ్యూం, కె.చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వి.భారతి, పలువురు ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

ముస్లిముల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు: పల్నాడు జిల్లా, నరసరావుపేటలో మసీదు ముతవల్లి ఇబ్రహీం ను హత్య చేసిన దుండగులను ఉరి తీయాలంటూ కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన ముస్లిం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి జియాలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేదని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తుండే వారన్నారు. పల్నాడు జిల్లా నరసారావు పేటలో ప్రాంతంలో ఇబ్రహీం అనే వృద్ధుడిని దారుణమైన హత్యకు గురికావడంతో ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలు ఉలిక్కి పడ్డారన్నారు. ఒక మసీదు స్థలం విషయంపై నడిరోడ్డులో అతి కిరాతకంగా నరికి చంపడం దారుణ మన్నారు. మృతుని కుటుంబానికి ఉద్యోగం, కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలకుమార్ అధ్యక్షత వహించారు. ఎంఇఒ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయంతో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తుందన్నారు. బైజ్యూస్ యాప్ ద్వారా సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధిస్తారన్నారు. నాడు-నేడుతో పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యాబోధన జరుగుతుందన్నారు. ఇంకా ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులకు 313, ఉపాధ్యాయులకు 38 ట్యాబ్‌లు వచ్చినట్లు ఎంఇఒ తెలిపారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గుత్తా గోపి, పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, చుండి, అయ్యవారిపల్లె సర్పంచులు ఇరపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు, పరిటాల వీరాస్వామి, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బాపతు మాలకొండారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-లింగసముద్రం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం స్థానిక ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి పెన్నా కృష్ణయ్య ట్యాబ్‌లను వినియోగించి బాగా చదువుకోవాలని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. జెడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ చెన్ను నళినిపద్మ మాట్లాడుతూ విద్యారంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 421మంది విద్యార్థులకు ట్యాబ్ వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఒ రవికుమార్, వైసిపి మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, అధికార ప్రతినిధి వి.కృష్ణారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఎం.శ్రీనివాసులు, సర్పంచ్‌లు పి.రాఘవులు, వి.శ్రీనివాసులు, పి.మహేష్, డి.మలి ్లఖార్జున, పాఠశాల హెచ్.ఎంలు కె.సూర్యప్రకాశ్‌రావు, యు. మాధవ రావు.ఎ.ఉమామహేశ్వరరావు, ఇందిర, స్కూల్ కమిటీ చైర్మన్ ఎం.మాల్యాద్రి పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సురేంద్ర బాబు అధ్యక్షతన పెద్ద ఎత్తున ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసుప్రభువు గీతాలాపనలు, చిన్న పిల్లల నత్యాలు అలరింపచేశాయి. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్రిస్టియన్ పేరు చెప్పుకొని ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ కార్యక్రమాలకు పంగనామాలు పెట్టారన్నారు. .అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తాను మేయర్ గా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు రాజకీయాలను పక్కనపెట్టి ప్రీ క్రిస్మస్ చేస్తున్నానని కొంతమంది లాగ ఎన్నికల సమయం దగ్గరపడిందని చేయడం లేదన్నారు. కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాశం సునీల్ కుమార్, మాజీ మంత్రి పరసారత్నం, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మినాయుడు, కంభం విజయరామిరెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, శివప్రసాద్, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జన్ని రమణయ్య పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కాలేజీలో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు కేకును కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ డీ.జకబ్ ,వి జోసెఫ్ పాల్గొని ఏసుప్రభు జన్మ వత్తాంతాన్ని ప్రేమ సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, ప్రిన్సిపల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పలుచోట్ల 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 17వ వార్డు బంగారమ్మ గుడి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సామాన్యులు బలైపోతున్నారని అన్నారు. చివరకు ఆ పార్టీ వాళ్ళు కూడా జగన్ పాలనను ఛీదరించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో దివి శ్రీనివాసులు, అమర రామలింగయ్య, చిమట సుబ్బారావు, దివి వెంకటేశ్వర్లు, ముట్టే రామారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉలవపాడు: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గారి ఆదేశాలతో ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీలోని సుబ్బరాయుడు సత్రం గ్రామంలో, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, యూనిట్ ఇన్చార్జ్ తాడితోటి రవి, స్థానిక నాయకులు గోరంట్ల వెంకటరావు, పున్నేపల్లి మోహన్, మిరియం రమణయ్య, భాస్కర్, ఎందేటి శ్రీను, గోపిశెట్టి వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: గుడ్లూరు మండలం, రాళ్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో, పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు, జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్తమైన పరిపాలన గురించి వివరించారు. చివరగా గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివద్ధి పథకాలను, వేరే ఏ ప్రభుత్వం కూడా తీసుకురాలేదన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యనమలమంద రమణయ్య, పాపనబోయిన శ్రీనివాసులు, మైదాల జనార్ధన్, మండల నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, నాయకులు గుత్తా మాలకొండయ్య, పువ్వాడి వేణుగోపాల్, ఇతర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిఎంపి వేడుకలు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ది ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 60 వసంతాల వేడుక విజయవంతం కావాలని నారాయణ ఆస్పత్రి ఎజిఎం భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో పీఎంపీ 60 వ వార్షికోత్సవం బ్రోచర్లను ఆయన విడిదలచేసి మాట్లాడారు. గత 23 సంవత్సరాల నుంచి పీఎంపీ వార్షికోత్సవానికి తప్పనిసరిగా హాజరవుతున్నానని తెలిపారు. ఈసారి వార్షికోత్సవ వేడుకలు తాడేపల్లిగూడెం లోని రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్నందున తాను వెళ్లలేక పోతున్నానని చెప్పారు. పీఎంపీలు ప్రాథమిక వైద్యానికే పరిమితం కాకుండా సమాజసేవా కార్యక్రమంలో పాల్గొంటూ సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వ అధికారుల నుండి రాజకీయ నాయకుల నుంచి మన్ననలు, ప్రశంసలు పొందుతున్నారన్నారు.

వీరి సేవను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ 60 వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, కేంద్ర పిఎంపి నాయకులు పాల్గొంటున్నందున ప్రతి పీఎంపీ సభ్యుడు విధిగా హాజరై వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, నాయకులు గోరంట్ల శేషయ్య, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.



టెంకాయ కొడుతున్న దృశ్యం

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-లింగసముద్రం : మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న కల్వర్టులు, సైడు కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎంపిపి పనులు ప్రారంభించారు. గ్రామంలో వివిధ ప్రాంతాలల్లో పనులను చేపట్టి పూర్తి చేస్తామని సర్పంచ్ మల్లిఖార్జున చెప్పారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదనపు కార్యదర్శిగా 'వీరంరెడ్డి'

ప్రజాశక్తి - లింగసముద్రం: ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘానికి జరిగిన ఎన్నికలో నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం, పెద పవని గ్రామానికి చెందిన వీరంరెడ్డి గోపికృష్ణ అదనపు కార్య దర్శిగా 252 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రస్తుతం గోపీకృష్ణ అమరావతి లోని రాష్ట్ర సచివాల యంలో సహాయ విభాగ అధికారిగా పనిచేస్తు న్నారు. 2019-20 మధ్య కాలంలో లింగసముద్రం మండలంలోని అన్నె బోయి న పల్లి, వీరరాఘవునికోట పంచాయతీలకు కార్య దర్శిగా పనిచేశారు. గోపీకృష్ణ అదనపు కార్యదర్శిగా ఎన్నికకావడంతో పెదపవని గ్రామస్తులు, లింగసముద్రం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవారి కోసం కందుకూరు ఊరిబయట నిస్సహాయలులైన వద్ధులను, వికలాంగులను గుర్తించి వారికి శుక్రవారం భోజన ప్యాకెట్లు అందించారు. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమా జానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. చేయి,చేయి కలుపుదాం. పేద వారిని ఆదుకుం దాం అనే నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.



గుడికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పున: నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా శరవేగంగా జరుగుతుంది. భక్తులు అమ్మవారి ఆలయానికి తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం కీర్తిశేషులు గోలీ మాలకొండయ్య, భార్య సుబ్బమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మయ్య కోడలు సులోచన రూ.25వేలు ఆర్టిజిఎస్ ద్వార అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మాదాల మాల్యాద్రి పాల్గొన్నారు.

అపోలోలో 'రోబోటిక్' సర్జరీ

-మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-నెల్లూరు

మహానగరాలకే పరిమితమైన 'రోబోటిక్' సర్జరీ విధానం నగరంలోని అపోలో స్పెషాలిటీ వైద్యశాలలో అందుబాటులోకి తీసుకొచ్చామని ఆ వైద్యశాల సీనియర్ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని అపోలో స్పెషాలిటీ వైద్యశాలలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఈ నూతన సర్జరీ విధానానికి సంబంధించిన వివరాలు వివరించారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి,అపోలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ఆర్థోపెడిక్ డాక్టర్లు పమ్మి కార్తీక్ రెడ్డి, పధ్వి, వివేకానందరెడ్డి, శశిధర్ రెడ్డి లతో పాటు అనస్థీషియా డాక్టర్ శ్రీనివాసన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిర్వహించే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ద్వారా, కచ్చితత్వంతో పాటు, రోగికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడం, నొప్పి కోత తక్కువగా ఉండడం, త్వరగా రికవరీ కావడం వంటివి ఎంతో మేలు చేస్తాయన్నారు. అటువంటి అత్యంత అధునాతమైన చికిత్సా విధానమైన రోబోటిక్ సర్జరీ నగరంలోని అపోలో స్పెషాలిటీ వైద్యశాలలో మొదటి రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి నేతత్వంలో డాక్టర్ శశిధర్ రెడ్డి ద్వారా విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ రోబోటిక్ సర్జరీలో ముందుగా కంప్యూటర్లో 3డి నమూనాను రూపొందించుకుని, ఆ తరువాత రోగి సిటీ స్కాన్ ఆధారంగా ఏ భాగంలో ఆపరేషన్ చేయాలో ఒక ఖచ్చితమైన వర్చువల్ ప్లానింగ్ ఏర్పాటు చేసుకొని రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ టెక్నాలజీ ద్వారా వైద్యులు ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తారని చెప్పారు. దీని ద్వారా రోగి త్వరగా కోలుకోవడంతోపాటు, శస్త్ర చికిత్స అనంతరం నొప్పి లేకుండా, తన సాధారణ కార్యకలాపాలను కొనసాగించుకోగలుగుతారని వెల్లడించారు. మహానగరాలకే పరిమితమైన ఈ మోకాళ్ల మార్పిడి రోబోటిక్ సర్జరీని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అపోలో డాక్టర్లు

భూసమస్యలు పరిష్కారం:మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని 32,231 ఎకరాల చుక్కల భూముల సమస్యను ఒకే విడతలో పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ కె విఎన్ చక్రధర్ బాబు, వెంకటగిరి, కందుకూరు, నెల్లూరు గ్రామీణ, ఉదయగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మానుగుంట మహీదర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలతో కలిసి మంత్రివర్యులు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్కల భూములు, వ్యవసాయం-పంట నష్టపరిహారం, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు, విద్య వైద్యం ఆరోగ్యం, జల జీవన్ మిషన్, రహదారులు భవనాలు, జల వనరులు, తదితర అంశాలపై మంత్రివర్యులు సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న చుక్కల భూముల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో పరిష్కారానికి నోచుకుంటుందన్నారు.ని ఒక్కో రైతు దరఖాస్తు చేసుకోవడం వాటికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారించి అధికారులు ఆదేశాలు జారీ చేసేవా రన్నారు. నేడు అలాంటి పరిస్థితి లేకుండా జిల్లాలో 32,231 ఎకరాలు చుక్కల భూములకు ఒకే విడతలో ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా 40వేల మంది రైతులకు లబ్ధి చేకూరే విధంగా వారికి సంబంధించి 22 578 సర్వే నంబర్లలో నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి త్వరలో ఆదేశాలు వస్తున్నాయన్నారు. 8 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం మరో మూడు నాలుగు రోజులు పాటు కొనసాగుతుందని చెప్పారు. వాక్‌ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో వైద్యసిబ్బంది నియామకం నగరంలోని సర్వజన ఆస్పత్రిలో మునుపెన్నడూ లేని విధంగా వాక్ ఇన్ ఇంటర్వ్యూలు ప్రవేశపెట్టి వైద్య సిబ్బందిని కావాల్సినంత మేరకు నియామకం చేయడం జరిగిందని తెలిపారు. వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్తు పాఠశాలల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కందుకూరు శాసనసభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టుకు సజావుగా నీరు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తాను లేవనెత్తే ప్రజా సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ దక్పథంతో చూడాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మానాద్, మున్సిపల్ కమిషనర్ డి హరిత, డిఆర్ఒ వెంకటనారాయణమ్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సాయిచంద్ పాదయాత్రకు స్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చెన్నయ్ మహానగరంలోని అమరజీవి స్మృతి వనం నుండి అమరజీవి జన్మస్థలమైన పడమటి పల్లెకు రచయిత త్రిపురనేని రామస్వామి మనవడు త్రిపురనేని సాయి చంద్ తలపెట్టిన కాలినడక దీక్ష 8వ రోజు శుక్రవారం కందుకూరు చేరుకుంది. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సాయి చందు కు ఘనంగా స్వాగతం పలికారు. పామూరు రోడ్డులో మాజీ శాసనసభ్యులు దివి శివరామ్ సాయి చందు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. పాదయాత్ర ద్వారా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి బయలుదేరి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వరకు కందుకూరు ఆర్యవైశ్యులు వెంట నడిచారు. మధ్యలో ఆర్యవైశ్యులు ఆయనకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కంచర్ల శ్రీకాంత్ సాయి చందుకి కలసి ఆయనకు సంఘీభావం తెలుపుతూ దుబ్బాడు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వద్దకు నడిచారు. కార్యక్రమంలో కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ, మురారిశెట్టి శ్రీకాంత్, బీరెల్ల వేణుగోపాలరావు, మురళి, నరసింహం, మోదడుగు వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం వారు సాయి చందు వెంట నడిచారు.

చంద్రబాబు పర్యటనపై సమీక్ష

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణ వైకుంఠపురంలోని ఎస్ఎస్ అపార్ట్‌మెంట్‌లో టిడిపి 5వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు సారథ్యంలో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ 29వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కావలి పర్యటన సందర్భంగా చేయాల్సిన కార్యాచరణపై మాట్లాడారు. తదుపరి వార్డుల వారీగా నాయకులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ నెల్లూరు మున్సిపల్ చైర్మన్, ఏపి మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్, పార్టీ సీనియర్ నాయకురాలు తాళ్లపాక అనూరాధ, క్లస్టర్ 5 పరిశీలకులు నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి కొల్లారు బాలకృష్ణ చౌదరి, 14 క్లస్టర్ పరిశీలకులు దావా పెంచలరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్యయ్య, పార్టీ ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని తమ సూచనలను అందించారు.

క్రీడాకారులకు 'మన ఫౌండేషన్' చేయూత

ప్రజాశక్తి-కలిగిరి : క్రీడాకారులకు మన ఫౌండేషన్ ద్వారా చేయూతనివ్వడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఉదయగిరి మాజీ మార్కెటింగ్ అధ్యక్షుడు, మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. కలిగిరి మండలంలోని పడమర గుడ్లదొన గ్రామంలో శుక్రవారం జాతీయస్థాయిలో జంప్‌రోప్ స్కిప్పింగ్ విభాగంలో వెండి పతకం సాధించిన చిట్టేటి సుష్మను మన్నేటి వెంకటరెడ్డి తన అనుచరులు ఘనంగా సన్మానించారు. కలిగిరి కస్తూరిబా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సుష్మ ఇటీవల థాయిలాండ్ లో జరిగిన పైపోటీల విభాగంలో వెండి పతకం సాధించింది. ఈ సందర్భంగా మన ఫౌండేషన్ అధినేత సుష్మకు రూ.15వేలు ఆర్థికసాయం కాస్మోటిక్ వస్తువులను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో మన ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు, కోవిడ్ సమయంలో బాధితులకు ఆర్థికసాయం, క్యాన్సర్, కిడ్నీ రోగుల వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. కేజీబీ పాఠశాల అధ్యాపకులను కూడా ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మదసాని వెంకటేశ్వరరావు, సర్పంచ్ శ్రీరాములు, గంగినేని రంగారావు, యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధుడికి ఆదరణ కేంద్రంలో ఆశ్రయం

ప్రజాశక్తి-బిట్రగుంట : గుంటూరు జిల్లా చిలుమూరికి చెందిన వృద్ధుడి భార్య పిల్లలు చనిపోగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు ఆదరణ కేంద్రం వారు ఆశ్రయం కల్పించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో కావలిలో రోడ్ల మీద తిరుగుతున్న సుందర రావు (70), కావలి హెల్పింగ్ హ్యాండ్స్ వి.మాల్యాద్రి ద్వారా సమాచారం తెలుసుకున్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు తన ఆదరణ కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ సుందర రావుకి వైద్యం చేయించి మంచి వ్యక్తిగా తయారైన తరువాత తన బంధువుల వివరాలు సేకరించి సహాయం చేస్తామని జీవిత కాలం ఆదరణ కల్పించగలనని తెలిపారు.

కరాటేలో "స్వర్ణాలు"

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జాతీయ స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో అత్యంత అద్భుతంగా రాణించి స్వర్ణ పతకాలను సాధించారు ఈ చిన్నారులు. జాతీయ స్థాయిలో రాణించిన ఈ చిన్నారుల గురించి సేకరించిన మేరకు... 18, 19, 20 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో 2022-23 నేషనల్ లెవల్ సూపర్ గోల్డ్ కరాటే లీగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు మండలంలోని సౌత్ ఆములూరు ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల 6, 7 తరగతులు చదువుతున్న విద్యార్థులు వి.బస్వంత్, జె.శశాంక్‌లు పాల్గొన్నారు. ఈ ఇద్దరు చిచ్చర పిడుగులు కరాటే కట్టా విభాగంలో ప్రత్యర్థులపై అద్భుతమైన పోటీని ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా ఈ చిన్నారులు ఫైట్ (కుమితే) విభాగంలో రాణించి సిల్వర్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్వర్ణ, సిల్వర్ పతకాలను సాధించి తమ పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ఈ కరాటే పిడుగులను శుక్రవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.రామానుజయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలతో అన్ని రంగాలలో ముందుండాలని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు షేక్. అఫ్సర్ బాషా మాట్లాడుతూ వీరికి చక్కటి శిక్షణ ఇస్తున్న శ్రీ హనుమాన్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ అధినేత మాస్టర్ పి.అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ. సుబ్బారావు, కె.వసంత లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచలకోనలో పూజలు

ప్రజాశక్తి-రాపూరు : మండలంలోని శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శ్రీ గోదా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. వైభవంగా కార్యక్రమంలో నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రాపూరు : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని ఏపూరు గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..పెంచలకోన వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తులు నెల్లూరుకి చెందిన వారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : సర్వేపల్లి, కొవ్వూరు ప్రాంతాలకు చెందిన రైతులు శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. మాండస్ తుపానుకు దెబ్బతిన్న రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులకు తీవ్రంగా నష్టపోయారు. కొరత ఉన్నదని ఎన్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ నిబంధనలు ఎవరి కోసం మనీ రైతులు గొంతు కోయడం కాదా అని రైతులు ప్రశ్నించారు. తుఫాను దాటికి దెబ్బతిన్న రైతాంగానికి పరిహారం ఇచ్చేందుకు కమిటీని ఏర్పాటు చేసి రైతాంగానికి నష్టం ఎంత జరిగిందో తేల్చాలని కలెక్టరేట్ ధర్నా గేట్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.

మాదకద్రవ్యాలతో ముప్పు తప్పదు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాదక ద్రవ్యాలతో ముప్పు తప్పదని ఆత్మకూరు సెబ్ సిఐ నయనతార పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు కళాశాలలో మాదక ద్రవ్యాల పై ఆమె అవగాహన కల్పించారు. ఎస్ఆర్‌జెడి కళాశాల లెక్చరర్లు సిబ్బంది ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని బండగాని పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ప్రజలు కార్మికులపై కేంద్ర మాటల వింటూ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని సిపిఎం పేదలు కార్మికులపై పోరాటం చేస్తూ వెన్నంటి ఉంటుందన్నారు. జిల్లాలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజలు కార్మికుల పక్షాన సిపిఎం పార్టీ నిలిచిందన్నారు. గిరిజనుల స్థలాల విషయంలో అధికార పార్టీ నాయకులు ఎంపిటిసి ఇంటిపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అలాంటి అవివేక పనులు మా పార్టీకి సరికాదన్నారు. గ్రామంలో సమస్యలు ఉంటే సామ్రశంగా చేసుకోవాలని పల్లెల్లో ఇలాంటి వాతావరణం తీసుకురాకూడదని పల్లెల్లో స్నేహ పూర్వ వాతావరణం తీసుకురావాలన్నారు. కొండకింద గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన ఫుట్ రోడ్డు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా సీతారాం సాగర్ నిర్మాణం చేపట్టేందుకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్, ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్‌భాషా, సిఐటియు నాయకులు తిరపతయ్య సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘం నాయకులు, శాఖ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ శ్రీనివాస స్కూల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కె.సుకన్య హాజరయ్యారు. క్రిస్మస్ సంబరాల్లో భాగంగా పిల్లలకు పండగ శుభాకాంక్షలు పాఠశాల కస్పాండెంట్ సురేష్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశేషాలను ఏసుక్రీస్తు బోధనలు లోక రక్షణ మొదలైన విషయాలను పిల్లలతో పంచుకున్నారు. పిల్లలు ఏసుక్రీస్తు జీవితం గురించి నాటికలు, పాటలు రూపంలో ప్రదర్శించారు. సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అందరికీ స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షరీఫ్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.


కొత్తపాలెం గ్రామంలో మాట్లాడుతున్న బీద గిరిధర్

విద్యుత్ ఛార్జీలపెంపుతో ప్రజలపై భారం

ప్రజాశక్తి-అల్లూరు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోతూ ప్రజలపై అధికభారం మోపుతున్నారని టిడిపి నాయకులు బీద గిరిధర్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పురిణి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బారాయుడు ఆదేశాలతో ఇంటింటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎంతోమంది మహిళలు రూ.200 వచ్చే కరెంటు బిల్లు రూ.900 వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేక అల్లాడిపోయారన్నారు. ప్రస్తుతం యూరియా కొరతతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తెలుగు దేశ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనమందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుల్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, విడవలూరు దశరథరామిరెడ్డి, నాయుడు, అరగల రమణయ్య, కావలి జగన్మోహన్ రావు తదితరులున్నారు.



జర్నలిస్టుకు విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

ఇటీవల అనారోగ్యానికి గురై బ్రెయిన్ సర్జరీ చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్న జర్నలిస్ట్, పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ రహమాన్‌ను మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. రహమాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో బయటకు వచ్చి,తిరిగి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనవెంట గోసల గోపాలరెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, ఆల్తూరు సతీష్‌రెడ్డి, అనుమలశెట్టి శివ, కర్నాటి సుబ్బారావు, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, కాటంరెడ్డి మల్లికార్జున రెడ్డి, గోపీకృష్ణ తదితరులున్నారు.

పలుచోట్ల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చదువులో సమానత్వం ఉంటే ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోగలుగుతుందని ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ ప్రాంగణంలో మండలంలోని పాఠశాలల్లోని 8వ తరగతి చదివేతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల అభివృద్ధి కోసం డిజిటల్ విద్యను ప్రవేశ పెట్టడంతో ఇవాళ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్పొరేట్ విద్యను విద్యార్థులకు అందించాలన్న లక్ష్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేశారని తెలిపారు. డిజిటల్ విధానంలో టీచింగ్‌ను విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశామని తెలిపారు. మండలంలో 8వ తరగతి విద్యార్థులకు 180 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశామని, మిగిలిన వారికి తర్వాత ఇస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ నజీర్‌బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు, ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి జిల్లాఉన్నత పాఠశాలలో కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒకటి నెరవేరేస్తున్న ఏకైక నాయకుడు కొనియాడారు. అంతేగాక విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన, విద్యా వసతి, ఫీజురీయింబర్స్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మండలంలో జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రైమరీ పాఠశాలలు సంబంధించిన 375 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి, మండల వైసిపి కన్వీనర్ తాళ్లూరి వెంకటకృష్ణ ప్రసాద్, మండల యూత్ కన్వీనర్ వెలినేని మహేష్ నాయుడు, ఎంఇఒ భాస్కర్, ఎంపిడిఒ విజయ్ కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి బిట్రగుంట : ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న బై జ్యూస్ ట్యాబ్‌లను శుక్రవారం బోగోలు పంచాయతీ కార్యాలయంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలను మార్చి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పాఠశాలలో అందిస్తున్నారని, ఈనాటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులకు మంచి భవిష్యత్తును ప్రభుత్వం కల్పించాలని ఉద్దేశంతో వారికి బైజ్యూస్ టాబులను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త జనగల మహేంద్ర, దగదర్తి నాయకులు మహేష్ నాయుడు, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, జెడ్‌పిటిసి కీర్తన, ఎంపిపి మేకల సుజాత, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, మేకల శ్రీనివాసులు, తూపురి పెంచలయ్య తుమ్మల రమణయ్య, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవింద్ రాజు, సెక్రటరీ నాగేంద్రకుమార్, విద్యార్థులు, పాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

- ప్రజాశక్తి కదనానికి స్పందన

ప్రజాశక్తి-అల్లూరు

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు తెలియజేశారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎరువులు, పురుగుమందుల వ్యాపారులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగుమందులకు సంబంధించి బిల్లులు తప్పకుండా ఇవ్వాలని హెచ్చరించారు. డీలర్లు రైతులకు అన్ని విధాల సహకరించాలని కోరారు. రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన ఎరువులన్నీ సకాలంలో రైతులకు అందిస్తున్నామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జిఒ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. అలాగే స్టాక్ బోర్డులో వివరాలను పొందుపరచాలని సూచించారు. రైతులను మోసం చేయకుండా నాణ్యమైన మైన ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు. కార్యక్రమంలో డీలర్లు పెనుమల్లి ప్రతాప్ రెడ్డి, పాపారావు, గోళ్ల సుధాకర్, శివారెడ్డి తదితరులలున్నారు.


డీలర్లతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

రైతులకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : మండలం లోని తుమ్మల పెంట పంచాయతీ పరిధి లోని పెద రాముడు పాలెం గ్రామంలో రైతు దినోత్సవం సందర్భంగా శుక్రవారం కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పొలాలలోవరి నాటుతున్న కౌలు రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, స్వయంగా ఆయనే పొలాల వద్దకు వెళ్లి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు, నాగబాబు సూచనలతో రాష్ట్రంలో కరువు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో ప్రతిఒక్క నియోజకవర్గంలో తెలుసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారన్నారు. కావలిలో నీళు ఉండి, క్రాప్ హాలిడే ప్రకటించుకోవడం దురదృష్టకరమని తెలిపారు. వ్యవసాయ మంత్రి కేవలం సర్వేపల్లి, రెండు మూడు నియోజకవర్గాలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సుబ్బారావు, జిల్లా కార్యదర్శి, రూరల్ మండల అధ్యక్షుడు వెంకయ్య, నాయకులు వెంకయ్య బాబు, లక్ష్మణ, బాలు, శ్యామ్, సుబ్బయ్య, రాయుడు, సంద్ర కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జాతీయ రైతు దినోత్స వం సందర్భంగా శుక్రవారం పద్మావతీ శ్రీదేవి ఆధ్వర్యంలో శ్రీసే వాసమితి ప్రాంగణంలో, తాళ్లూరు రమణయ్య, ప్రసాదు, గోవింద్, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణ అనే ఐదుగురు రైతులకు దుశాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పఠాన్ రసూల్‌ఖాన్ మాట్లాడుతూ ఆడబిడ్డ పద్మావతీశ్రీదేవి సేవలు నిరంతరం ఇలాగే సాగాలన్నారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేక పోతోందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేక పోతుందన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు పురపాలకసంఘంలో మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం వీధి విక్రయదారుల సర్వేపై శిక్షణ తరగతులు నిర్వహించారు. వీధి విక్రయదారులకు బ్యాంకు రుణాల సదుపాయంపై వివరించి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచుకోవాలని మున్సిపల్ మేనేజర్ ఎస్.మోహనకుమారి సూచించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్, లేబర్ ఆఫీసర్ రామారావు పాల్గొని ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. మెప్మా సి.ఎం.ఎం. అంకయ్య సి.ఒ.మాధవి, అలీ బైగ్ పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో శ్రమదానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట సర్పంచ్ భర్త జిలాని శుక్రవారం కూలీలతో పాటు కాలువ నిర్మాణ పనులలో స్వయంగా శ్రమదానం చేశారు. స్థానిక పంచాయతీ పరిధిలోని 1వ వార్డు తూర్పు వీధిలో నూతనంగా చేపట్టిన సైడ్ కాలువ పనులను పరిశీలించడానికి వచ్చిన సర్పంచ్ కూలీలను ఉత్సాహపరచడానికి తాను కూడా కూలీలతో మమేకమై శ్రమదానం చేశారు. నాయకులు చల్లా హరికృష్ణరెడ్డి, వసీం, ఉంగరాల కాలేశా, వార్డుమెంబర్ మస్తానయ్య, స్థానికులున్నారు.



ఓటర్ లిస్టులో మరణించిన వారి పేర్లు తొలగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

గ్రామాల్లో మరణించిన ఫారం-6, ఫారం-7 ఓటరు లిస్టులో గుర్తించి వెంటనే తొలగించాలని డిప్యూటీ తహశీల్దార్ ఫజిహ పేర్కొన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్‌ఒలు తక్షణమే అందుబాటులో ఉన్న ఫారం 6, 7 చెక్ లిస్టులో మరణించిన వారి పేర్లు తొలగించాలని ఆదేశించారు. మూడు రోజుల్లోగా సమస్యను పరిష్కరించేందుకు బిఎల్‌ఒలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఎన్నికల కార్యాలయం సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ఆవాజ్ మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో 25వ తేదీన జరిగే ఆవాజ్ మండల మొదటి మహాసభను జయప్రదం చేయాలని ఆత్మకూరు ఆవాజ్ పట్టణ కమిటీ సభ్యులు యస్ధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ఆవాజ్ జిల్లా కార్యదర్శ షేక్.రషీద్, అధ్యక్షులు షేక్.రఫీ అహ్మద్ హాజరవుతారని తెలిపారు. మండల మహాసభ 25వ తేదీ ఉదయం 9 గంటలకు, మున్సిపల్ బస్టాండ్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి సిపిఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం, అనంతరం ఆవాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని ఆవాజ్ కమిటీ, అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులందరూ ర్యాలీ కోసం జన సమీకరణ చేయాలన్నారు. సమయాభావం వల్ల వ్యక్తిగతంగా అందరితో కలవలేక పోతున్నామని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియా ద్వారా ప్రింట్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరికీ ఆహ్వానిస్తూ తెలియపరుస్తున్నా మన్నారు. ప్రతిఒక్కరూ ఆవాజ్ మండల మహాసభ జయప్రదం చేయడానికి సహకరించాలన్నారు. కార్యక్రమానికి ముస్లిం సోదరులు, సోదరీమణులు, ప్రజాతంత్ర వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పంచముఖ శక్తి గణపతి ఆలయంలో 13, 14 వార్డు కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య యాదవ్, వెంకటేశ్వరరావు స్వామి వారికి పూజలు నిర్వహించారు. కరటంపాడు విఆర్ఒ ప్రతాప్, కార్యదర్శి అంకయ్య పూజలో పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అమలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఎటువంటి ఆర్థిక కష్టాలు వచ్చినా రాజీ పడకుండా అమలు చేస్తున్నారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణు గోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. శుక్రవారం ఆయన మండలంలోని గండ్లవీడు గ్రామంలో జరిగిన గడప గడకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ప్రజలకు సకాలంలో వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి ముందజలో వున్నారని ఆయన తెలిపారు. ఎంపిడిఒ సి.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసి వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రివ్యూ సమావేశంలో పడకండ్ల సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, తహశీల్దార్ లక్ష్మి నరసింహం, అగ్రికల్చర్ అధికారి కిషోర్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సచివాలయం సిబ్బంది వైసిపి నాయకులు దొరస్వామి నాయుడు, అఖిల్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి

చంద్రబాబునాయుడిపై నల్లపరెడ్డి ధ్వజం

ప్రజాశక్తి-కొడవలూరు : మాజీ సిఎం, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడిపై కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విమర్శించారు. కొడవలూరు మండలం తాటాయకుల దిన్నెలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డిపై చంద్రబాబు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. గురువారం నాటి బహిరంగ సభల్లో చంద్రబాబు హద్దు మీరి విమర్శలు చేయడం జుగుప్సాకరంగా ఉందన్నారు. ప్రజలంతా పార్టీలకతీతంగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకొంటున్నారని తెలిపారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలి జ్యోతి, సర్పంచ్ మారంరెడ్డి, పెమ్మారెడ్డిపాలెం సర్పంచ్ నవీన్, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.